ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
డిసెంబర్ 10, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## మనోజ్ ఆధీనంలోకి 'మంచు టౌన్'!

బౌన్సర్ల సాయంతో జల్‌పల్లిలోని ఫామ్‌హౌస్ స్వాధీనం

మధ్యాహ్నం సోదరుడితో మంచు లక్ష్మి చర్చలు

రాత్రి పహాడీషరీఫ్ పోలీసుస్టేషన్‌కు వెళ్లిన మనోజ్

తనకు, తన భార్యకు, పిల్లలకు ముప్పు ఉందని ఫిర్యాదు

మోహన్‌బాబుపై 329, 351, 115 సెక్షన్ల కింద కేసు నమోదు

కొద్దిసేపటికే మనోజ్, మౌనికపై వాట్సాప్ ద్వారా మోహన్‌బాబు ఫిర్యాదు

తన భద్రత, ఆస్తుల విషయంలో భయపడుతున్నానని వెల్లడి



హైదరాబాద్: సినీ నటుడు మంచు మోహన్‌బాబు కుటుంబంలో రేగిన కలకలానికి సంబంధించి సోమవారం కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్ శివార్లలోని జల్‌పల్లిలో ఉన్న ఆయన ఫామ్‌హౌస్ 'మంచు టౌన్'ను ఆయన కుమారుడు మంచు మనోజ్ స్వాధీనం చేసుకున్నా రు.

2లో



## దేశాన్ని అస్థిరపర్చే కుట్ర!

బీజేపీ అధ్యక్షుడు నడ్డా ఆరోపణలు

తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

రాజ్యసభలో ఇద్దరి మధ్య మాటల యుద్ధం



## చరిత్ర తెలియని దద్దమ్మలు

కాంగ్రెస్ సన్నాసులతో అప్రమత్తంగా ఉండాలి

ఏ పథకమూ అమలు చేయకుండానే విజయోత్సవాలా?

ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. బీఆర్‌ఎస్‌దే గెలుపు

420 హామీలపై పోరాటాలకు సిద్ధం కావాలి

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

మేడ్చల్/దుండిగల్: రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, 90 నుంచి 100 సీట్లు గెలుస్తామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. సోమవారం గండిమైసమ్మలో నిర్మించిన మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగించారు. రుణ మాఫీ చేసినట్లు గొప్పలు చెప్పిన రేవంత్‌రెడ్డి మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో ఒక్కరికీ రుణమాఫీ ఎందుకు కాలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ సభలో ప్రసంగిస్తున్న సమయంలో రుణ మాఫీకి సంబంధించిన పలు పత్రాలను బాధిత రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు.

2లో



## ఈ సమావేశాల్లోనే జమిలి

బిల్లును ప్రవేశపెట్టనున్న కేంద్రం

జేపీసీకి సిఫార్సు చేసే అవకాశం!

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లును ప్రస్తుత శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సమాయత్తమవుతున్నది. ఈ మేరకు కసరత్తు చేస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. బిల్లును సభలో ప్రవేశపెట్టిన తర్వాత విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి(జేపీసీ) సిఫార్సు చేసే అవకాశం ఉన్నట్టు తెలిపాయి. ఈ బిల్లుపై చర్చించేందుకు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల స్పీకర్‌లనూ ఆహ్వానించనున్నట్టు సమాచారం.

2లో



## క్షేత్రస్థాయిలోనే చెక్ పడాలి!

పంపిణీ దగ్గరే బ్రేకులు వేయాలి

పోర్టుల్లో తనిఖీలతోనే ఏమీకాదు

రేషన్ డీలర్లు దారి మళ్లిస్తేనే కేసులు


కానీ, కార్డుదారులే ఇచ్చేస్తున్నారు

అక్రమ బియ్యంపై పోలీసుల నివేదిక సిద్ధం

2లో

## ప్రతి ఇంట్లోని కన్న తల్లిలా తెలంగాణ తల్లి





తెలంగాణ సంస్కృతికి రూపమైన బహుజన తల్లి

మేధావులు, ఉద్యమకారుల అభిప్రాయం మేరకే

గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు

9మంది ఉద్యమకారులకు రూ.కోటి, 300 గజాలు

అసెంబ్లీ, విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్

రాష్ట్ర వేడుకగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం

మండల స్థాయి వరకు 'డిసెంబరు 9' పండుగ

తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే ప్రతి ఇంట్లోని కన్నతల్లిని చూసిన భావన కలుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరికీ అమ్మను చూసిన భావన కలిగేలా విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, అస్తిత్వం ఉట్టిపడేలా బహుజనుల తెలంగాణ తల్లిగా రూపొందించామన్నారు.

2లో

# దేశాన్ని అస్థిరపర్చే కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: పార్లమెంట్ సమావేశాల్లో అదానీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబడుతున్న నేపథ్యంలో అధికార బీజేపీకి 'జార్జ్ సోరోస్' అస్త్రం దొరికింది. అమెరికన్–హంగేరియన్ వ్యాపారవేత్త జార్జ్ సోరోస్ ఫౌండేషన్ నిధులు సమకూరుస్తున్న సంస్థతో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి సంబంధాలు ఉన్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ అంశంపై పార్లమెంటులో చర్చించాలనే డిమాండ్‌ను తెరపైకి తెచ్చింది. బీజేపీ ఆరోపణలపై సోమవారం రాజ్యసభలో గందరగోళం నెలకొంది. కేంద్ర మంత్రి జేపీ నడ్డాబీ రాజ్యసభలో ప్రతిపక్ష నేత ఖర్గే మధ్య మాటల యుద్ధం నడిచింది. కాంగ్రెస్ పార్టీ విదేశీ శక్తుల చేతుల్లో 'సాధనం'గా వ్యవహరిస్తోందని నడ్డా ఆరోపించారు. సోరోసతో కాంగ్రెసకు సంబంధాలు ఉన్నాయని, భారత్‌ను అస్థిరపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దీనిపై ఖర్గే తీవ్రంగా స్పందించారు. నడ్డా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. సమస్యల నుంచి ప్రజల నుంచి దృష్టి మరల్చేందుకే బీజేపీ నిరాధార ఆరోపణలు చేస్తోందన్నారు. ఈ క్రమంలో నడ్డా, ఖర్గేలను తన చాంబర్‌కు రావాలని ధన్‌ఖడ్ ఆదేశించారు. విపక్ష పార్టీల ఎంపీలు తాము లేవనెత్తిన అంశాలపై చర్చించాలని పట్టుబట్టడంతో సభ వాయిదాల పర్వంలో నడిచింది. రెండోసారి వాయిదా అనంతరం సభ తిరిగి ప్రారంభమైన తర్వాత నడ్డా మాట్లాడుతూ.. ఫోరమ్ ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా ఫసిఫిక్ ఫౌండేషన్‌కు సోరోస్ సంస్థ నిధులు సమకూరుస్తోందన్నారు. ఆ ఫౌండేషన్‌కు సోనియా సహ అధ్యక్షురాలిగా ఉన్నారని చెప్పారు. ఇది చాలా తీవ్రమైన అంశమన్నారు. 'ఇది భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది. జాతీయ భద్రతపై ఆందోళనను పెంచుతోంది. దేశ భద్రతతో కాంగ్రెస్ ఆటలు ఆడుకుంటోంది. అందుకే ఈ అంశంపై చర్చించాలని కోరుకుంటున్నాం' అని పేర్కొన్నారు. దీంతో సోనియా, సోరోస్ సంస్థ సంబంధాలపై వెంటనే చర్చ చేపట్టాలని కోరుతూ బీజేపీ ఎంపీలు నినాదాలు చేశారు. బీజేపీ సభ్యుల డిమాండ్‌పై కాంగ్రెస్ ఎంపీలు ఖర్గే, జైరాం రమేశ్ అభ్యంతరం వ్యక్తం చేశారు

## ఈ సమావేశాల్లోనే జమిలి

కాగా, జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై కేంద్ర ప్రభుత్వం నియమించిన రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇప్పటికే నివేదిక సమర్పించిన సంగతి తెలిసిందే. లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని, ఆ తర్వాత 100 రోజులకు అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని కోవింద్ కమిటీ సిఫార్సు చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సెప్టెంబర్‌లో 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్టు అప్పుడే ప్రచారం జరిగింది. అయితే, పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు బిల్లుపై ఏకాభిప్రాయ సాధన కోసం కేంద్రం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రతిపక్ష పార్టీలతో చర్చలు జరిపే బాధ్యతలను ప్రభుత్వం కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అర్జున్‌రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజుకు అప్పగించింది. తమ పట్ల వివక్షా వైఖరిని ప్రదర్శిస్తున్న రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు యోచిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన తీర్మానంపై 50 మంది ప్రతిపక్ష ఎంపీలు సంతకం చేసినట్టు ఆ వర్గాలు సోమవారం తెలిపాయి. రాజ్యసభ నుంచి తాము తరచు వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి చైర్మన్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు చైర్మన్ తగినంత సమయాన్ని కేటాయించడం లేదని వారు భావిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**మెతుకు సీమ / రేగోడు:** మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, పిసిసి మెంబర్ మున్నూరు కిషన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీనేనని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సంక్షేమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ నెంబర్ చోటు మియా, గ్రామ అధ్యక్షులు శంకరప్ప, మాజీ జడ్పిటిసి రాజేందర్ పాటిల్,పి ఎ సి ఎస్ డైరెక్టర్ శివరాజ్,మాజీ ఎంపీటీసీ నరసింహులు, ఏఎంసి డైరెక్టర్ శ్రీధర్, నాయకులు ప్రభాకర్, అంజిరెడ్డి,యువ నాయకులు పాల్గొన్నారు.


## మేడ్చల్ జిల్లాలో కేటీఆర్ గారి చేతుల మీదుగా తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్



**మెతుకు సీమ / పటాన్చెరు :** బీఆర్ఎస్ ఎం.ఎల్.సి శంబిపూర్ రాజు గారి ఆధ్వర్యంలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పార్టీ కార్యాలయం వద్ద గండిమైసమ్మ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ముఖ్య అతిథిగా హాజరై బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసును మరియు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ వెంకటేష్ గౌడ్ గారు యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్, తమ అనుచరులు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రిథ్వీరాజ్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, వేశారు. "తెలంగాణ తల్లి విగ్రహం మన రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రతి కార్యకర్త ఈ ఆత్మగౌరవాన్ని గుండెల్లో మోస్తూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలి అని అన్నారు. కార్యక్రమంలో జిన్నారం మండల అధ్యక్షుడు నాయకోటి రాజేష్, %వీూ=% యువసేన సభ్యులు, ఇతర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక నేతల సమక్షంలో మరింత వైభవంగా నిర్వహించబడింది.

# ప్రతి ఇంట్లోని కన్న తల్లిలా తెలంగాణ తల్లి

(మొదటి పేజీ తరువాయి)



హైదరాబాద్: తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే ప్రతి ఇంట్లోని కన్నతల్లిని చూసిన భావన కలుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరికీ అమ్మను చూసిన భావన కలిగేలా విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, అస్తిత్వం ఉట్టిపడేలా బహుజనుల తెలంగాణ తల్లిగా రూపొందించామన్నారు. విగ్రహ రూపకల్పన సందర్భంలో రెండు అంశాలు ప్రస్తావనకు వచ్చాయని, దేవతలా ఉండాలా? సొంత మాతృమూర్తిలా ఉండాలా? అన్న చర్చ జరిగిందని పేర్కొన్నారు. దేవత గుడిలో ఉంటుందని, తల్లి ఇంట్లో ఉంటుందని, మనల్ని ఒడిలో పెట్టుకుని పెంచుతుందని గుర్తు చేశారు. పైగా అందుకే తల్లి రూపమే ఉండాలన్న అభిప్రాయాల మేరకు బహుజనుల తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని వెల్లడించారు. సోమవారం అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 10.30 గంటలకు సభ ప్రారంభం కాగానే.. స్పీకర్ ప్రసాద్‌కుమార్ అనుమతితో తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడారు. "తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన సందర్భంలో రెండు అంశాలు చర్చకు వచ్చాయి. విగ్రహం.. వజ్ర వైడూర్యాలు, కిరీటాలు, భుజకీర్తులతో దేవతలా ఉండాలా? లేక మనల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకునే మన అమ్మలా ఉండాలా? అనే ప్రస్తావన వచ్చింది. మేధావులు, ఉద్యమకారులు, కవులు, కళాకారులందరూ తెలంగాణ తల్లి విగ్రహం మన తల్లిలా ఉండాలని అభిప్రాయపడ్డారు. దేవత గుడిలో ఉంటుంది.. తల్లి మన ఇంట్లో ఉంటుంది. తల్లి ఒడిలోనే మనం పెరుగుతాం కాబట్టి.. తెలంగాణ తల్లి కావాలని చెప్పారు. తల్లి ప్రతిరూపాన్ని పెట్టుకోవాలని సూచించారు. ఆ మేరకే ప్రతి ఇంట్లో కన్న తల్లిని చూసినట్లుగా ఉండే విగ్రహాన్ని రూపొందించాం" అని సీఎం అన్నారు.

**మాతృమూర్తిలా రాష్ట్రాన్నిచ్చిన సోనియా**

ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోవడానికి ఈ తెలంగాణ సమాజం శక్తినంతా కూడదీసుకుని వీరోచితంగా పోరాటం చేసిందని సీఎం రేవంత్ అన్నారు. ఆ పోరాటాల్లో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు ప్రత్యేక భూమికను పోషించాయన్నారు. "ఉన్నత విద్య కోసం, తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తండాలు, గూడేలు, మారుమూల పల్లెల్లోని పేదలు, అత్యంత నిరుపేదలైన బహుజనులు తమ పిల్లలను ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలకు పంపించారు. కానీ, ఆ విద్యార్థులు చదువొక్కటే కాదు.. సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల పరిష్కారానికి కూడా పోరాటం చేయాలని భావించారు. లక్షలాది మంది విద్యార్థులు తెలంగాణ పోరాట బాట పట్టారు. వారి స్ఫూరితోనే తొలి దశ, మలి దశ ఉద్యమాలు సాగాయి. వివిధ కారణాల వల్ల ప్రత్యే రాష్ట్ర ఆకాంక్ష వాయిదా పడుతూ వచ్చినప్పుడు... చివరి రక్తపు బొట్టు వరకు, ఆఖరి శ్వాస వరకు, సమిధలైనా పర్వా లేదంటూ ఆనాడు యువత ఉద్యమానికి ముందుకొచ్చింది. శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య, ఇషాన్‌రెడ్డి... ఇలా ఎంతో మంది విద్యార్థులు ఉద్యమకారులు, ఆకాశంలో తారాజువ్వలై, రాష్ట్రం కోసం అమరులయ్యారు. అలాంటి సందర్భంలో సోనియాగాంధీ.. ఒక మాతృమూర్తిగా, రాజకీయ ఆలోచనలను పక్కనపెట్టి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి, ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి ఉదాత్తమైన నిర్ణయం తీసుకున్నారు. 2009 డిసెంబరు 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందంటూ ప్రకటన ఇప్పించారు.

## మనోజ్ ఆధీనంలోకి 'మంచు టౌన్'!

మనోజ్‌పై దాడి జరిగిందనే వార్తల నేపథ్యంలో ఆదివారం ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరిన మనోజ్.. సోమవారం ఉదయం డిశ్చార్జి అయ్యారు. వెంటనే బౌన్సర్లతో కలిసి వెళ్లి ఫామ్‌హౌస్‌ను స్వాధీనం చేసు కున్నారు. %ఆపై సోమవారం రాత్రి.. తనపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారంటూ పహాడీషరీఫ్ పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఇది జరిగిన గంటలోనే మోహన్‌బాబు వాట్సాప్ ద్వారా రాచ కొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబుకు ఫిర్యాదు పంపారు. అందులో తన కుమారుడు మనోజ్, అతని భార్య మౌనికపై చర్యలు తీసుకోవాలని కోరారు. అసాంఘిక శక్తుల నుంచి తన ప్రాణానికి, తన ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు.

**పోలీసులకు వైద్య పరీక్షల రికార్డులు**

బంజారాహిల్స్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన మనోజ్‌కు వైద్యులు సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే తది తర పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు రికార్డులు డిశ్చార్జి సమయంలో మనోజ్‌కు ఇచ్చారు. వాటిని మనోజ్ వెంటనే వాట్సాప్ ద్వారా పహాడీషరీఫ్ పోలీసులకు పంపారు. తొలుత తన ఇంటికి వెళ్లారు. తర్వాత కొందరు బౌన్సర్లతో కలిసి జల్‌పల్లిలోని మంచు టౌన్‌కు వెళ్లారు. వీరి వెంట కర్నూలు నుంచి వచ్చిన కొందరు భూమా మౌనిక అనుచురులు కూ డా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం దుబాయ్‌లో ఉ న్న మంచు విష్ణు సైతం కొందరు బౌన్సర్లను ఫామ్ హౌస్ వద్దకు పంపారు. ఇలా మనోజ్, విష్ణులకు సంబంధించిన దాదాపు 70 మంది బౌన్సర్లు అక్కడకు చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రస్తుతం ఈ ఫామ్‌హౌస్ చుట్టూ, గేట్ వద్ద కొందరు మహిళ బౌన్సర్లు కూడా పహారా కాస్తున్నారు. అయితే పహాడీషరీఫ్ పోలీసులతో ఫోన్‌లో మాట్లాడిన మనోజ్.. వారిలో బౌన్సర్లు లేరని చెప్పి నట్లు తెలిసింది. కాగా మనోజ్ ఇంట్లో ఉండగానే మధ్యాహ్నం మంచు టౌన్‌కు వచ్చిన మోహన్‌బాబు కుమార్తె మంచు లక్ష్మి గంటకు పైగా మనోజ్‌తో చర్చలు జరిపి వెళ్లారు. తర్వాత రాత్రి 7 గంటల ప్రాంతంలో మనోజ్ హఠాత్తుగా పహాడీషరీఫ్ పోలీసుస్టేషన్‌కు వచ్చారు. ఆదివారం ఉదయం తనపై పది మంది గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేశా రని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇచ్చారు. సీసీ కెమె రాల హార్డ్‌డిస్క్ మాయం అయిందని, దీని వెనుక కిరణ్, విజయ్ రెడ్డి అనేవారి పాత్ర ఉన్నట్లు అను మానాలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ గురవారెడ్డి మాట్లాడుతూ.. మనోజ్ తనపై ఎవరు, ఎందుకు దాడి చేశారో తెలియదని, తనకు, తన భార్యకు, పిల్లలకు ముప్పు ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు.

# క్షేత్రస్థాయిలోనే చెక్ పడాలి!

అమరావతి: పేదల ఆకలి తీర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందజేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండాలంటే పోర్టులో చర్యలతోనే సరిపెడితే కుదరదు. క్షేత్రస్థాయిలోనే చెక్ పడాలి! ముందు అసలు బియ్యం సరఫరాలోనే దుర్వినియోగం ఆపాలి. మిల్లర్లు, ఎగుమతిదారులకు రేషన్ బియ్యం చేరకుండా ఉండాలంటే డీలర్లు, లబ్ధిదారుల నుంచే సంస్కరణ మొదలు పెట్టాలి. అధికారుల లంచాలు, ప్రజాప్రతినిధుల మామూళ్లు, మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట పడాలంటే ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వానికి పోలీసు శాఖ గట్టిగా సూచించనుంది. రాష్ట్రం నుంచి రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగిపోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సీఎస్, డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్ ఇతర ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాకినాడ పోర్టు నుంచి లక్షల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని ఆఫ్రికా దేశాలకు అక్రమంగా రవాణా చేస్తూ వేలకోట్లు దోచుకొంటున్న మాఫియా కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ తన పరిశీలనతో నివేదికను సిద్ధం చేసింది. 1.48లక్షల కుటుంబాలకు ఏటా 12,800కోట్లు ఖర్చు చేసి పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా సరఫరా చేస్తున్నాయి. ఈ బియ్యాన్ని కాకినాడ పోర్టు నుంచి విచ్చలవిడిగా ఆఫ్రికా దేశాలకు అక్రమంగా ఎగుమతి చేస్తున్న మాఫియా కట్టడికి ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రయత్నించడం జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. బియ్యం అక్రమ ఎగుమతులు, అక్రమార్కుల దోపిడీపై తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లి పవన్ కల్యాణ్ చర్చించారు. కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయి పేదల ఆకలి తీరకపోగా, మాఫియా ప్రమాదకరంగా తయారయ్యే అవకాశం ఉందని వివరించారు. అనంతరం సీఎస్ నీరబ్‌కుమార్, డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇంటెలిజెన్స్ అధిపతి మహేశ్ చంద్ర లడ్డాతో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ ఎగుమతులు ఆగిపోవాల్సిందేనని, అందుకు అవసరమైన చర్యలు ఏమేమి తీసుకోవాలో ఉన్నతస్థాయిలో చర్చించి సూచనలు చేయాలని ఆదేశించారు. దీంతో జిల్లాల నుంచి సమాచారాన్ని తెప్పించుకున్న పోలీసు ఉన్నతాధికారులు మొత్తం చైన్‌పై సమీక్షించారు. రేషన్ మాఫియా కట్టడికి ఇబ్బందులు, సవాళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదిక సిద్ధం చేసినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు...

**ఖాతాలో నగదు లేదా సన్న బియ్యం సరఫరా**

రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులే స్వచ్ఛందంగా డీలరుకు ఇచ్చి డబ్బు తీసుకొంటున్నారు. వీధి చివరల్లోకి బియ్యం తీసుకొచ్చే వాహనం దగ్గరికి వెళ్లి కిలో పదినుంచి పన్నెండు రూపాయలకు ఇచ్చేస్తున్నారు. మరికొన్ని చోట్ల ఆటోలు తీసుకుని చిరు వ్యాపారులు ఇళ్లకు వెళ్లి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. వాటిని ఒక గోడౌన్‌కు చేర్చి రైస్ మిల్లర్‌కు విక్రయిస్తే అక్కడ పాలిష్ చేసి ఎగుమతిదారులకు విక్రయిస్తున్నారు. అయితే, లబ్ధిదారుల నుంచి ఎగుమతిదారు వరకూ అందరిపై చర్యలు తీసుకోవడం కష్టం. ప్రభుత్వం పేదలకు ఉచితంగా సరఫరా చేస్తున్న బియ్యాన్ని రేషన్ డీలర్ పక్కదారి పట్టిస్తే ఐపీసీ 409(బీఎన్ఎస్ 316) కింద పోలీసులు కేసు నమోదు చేసేందుకు అవకాశం ఉంటుంది. ఎక్కువ మంది లబ్ధిదారులు బియ్యం వద్దు.. డబ్బులు ఇవ్వండి అంటున్నారు.



# చరిత్ర తెలియని దద్దమ్మలు

దీంతో ఆయన స్పందిస్తూ ఒక్క ఘట్‌కేసర్ మండలంలోనే రుణమాఫీ అయ్యే రైతులు 1189 మంది ఉంటే ఒక్కరికీ కూడా రుణమాఫీ కాలేదని రికార్డులు చూపిస్తుంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రుణమాఫీ రైతులందరికీ చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ సన్నాసులకు ఇదొక్కటి సాక్ష్యం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు అమలు జరిగేలా ప్రజలకు మద్దతుగా ప్రజా పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రను తెలుసుకోలేని దద్దమ్మలు కాంగ్రెస్ సన్నాసుల పట్ల అప్రమత్తంగా ఉండకపోతే తెలంగాణను నిండా ముంచుతారన్నారు. రాష్ట్రంలో ఎన్నిక ఏదైనా.. బీఆర్ఎస్‌దే గెలుపు ఉండేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇప్పటికే కాంగ్రెస్ సర్కారుపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఏ ఒక్క పథకం అమలు చేయకుండానే ప్రజాపాలన పేరిట విజయోత్సవాలను నిర్వహిస్తూ ప్రజా సంపదను దుర్వినియోగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే బూత్ స్థాయి నుంచి సభ్యత్వాలను చేస్తూ.. పూర్తిస్థాయిలో కమిటీలను వేసుకొని పార్టీకి పునర్వైభవాన్ని తీసుకొచ్చేలా నూతన ఒరవడికి శ్రీకారం చుడుతామన్నారు.



# విశాలాంధ్ర 23 వ పుస్తక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్

## ప్రదర్శనలో అన్ని వర్గాల ప్రజల అభిరుచులకు తగిన విధంగా పుస్తకాలు లభ్యం

## పుస్తక ప్రదర్శన మరో ఐదు రోజులు పొడిగిపు

విశాఖపట్నం వార్త మిర్రర్ : రాష్ట్ర వ్యాప్తంగా పుస్తక ప్రదర్శనలు నిర్వహించి ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా పుస్తకాలు ఒకే చోట లభ్యం అవుతున్నాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు అన్నారు. ఈరోజు టర్నర్ చౌల్ట్రీ వద్ద జరుగుతున్న విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ సాహితీ వికాసానికి ఎటువంటి లాభాపేక్ష లేకుండా కృషి చేస్తున్న విశాలాంధ్ర నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ద్వారా నగర ప్రజలు, పుస్తక ప్రియులకు ఒక మంచి వేదిక అవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం విశ్రాంతి ఆచార్య చందు సుబ్బ రావు అరసం కార్యదర్శి ఉప్పల అప్పల రాజు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అచ్యుత రావు .సీపీఐ నాయకులు సత్యాంజనేయులు స్థానిక కార్పోరేటర్ పొడుగు కుమార్ ఆర్య వైద్య కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లూరు రూప జనసేన నాయకులు మద్రివేముల శ్రీనివాసు టర్నర్ చౌల్ట్రి ఇఓ లక్ష్మి ప్రసన్న గారునిర్వాహకులు,



స్థానిక కూటమి నేతలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.. . డిసెంబర్ నెల 15 వరకు పుస్తక ప్రదర్శన కొనసాగుతుంది అని తెలయపర్చారు

# ఘనంగా సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు సాంప్రదాయ దినోత్సవం

## ఏకత్వమే భారతదేశ విజయ రహస్యం-డా, జి నాగయ్య

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) : సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల సాంప్రదాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. నృత్యాలు బతుకమ్మ ఆటపాటలతో హోరెత్తించారు ఈ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాలకు సంబంధించిన సాంప్రదాయాలను తెలంగాణ బోనాలు, బతుకమ్మ ఆంధ్ర ప్రదేశ చెందిన సంక్రాంతి, కేరళకు చెందిన ఓనం, మరియు తమిళ కర్ణాటక ఒరిస్సా బీహార్ ,పంజాబ్ మధ్యప్రదేశ్ ,గుజరాత్ భాషలకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహార వ్యవహారాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కళాశాల చైర్మన్ డాక్టర్ జి నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులకు సాంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వమే భారత దేశ విజయ రహస్యమని ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు బోధించారు. కళాశాల సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్ , డైరెక్టర్ జి భగత్, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ డాక్టర్ సునీత , డాక్టర్ కృష్ణ అర్జునరావు, ఆల్ హెచ్వోడీస్, డా, మారగోని వెంకటేష్ గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగినది




# లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిడ్స్



దేవరకొండ డిసెంబర్ 09 వార్త మిర్రర్ : లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ వారి ఆధ్వర్యంలో సోమవారం నాడు దేవరకొండ మండలం ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూత్ ఎంపవర్మెంట్ చైర్ పర్సన్ ఎం జె ఎఫ్ రేపాల మదన్మోహన్ రావు పాఠశాలలోని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభకు క్రీడలు స్ఫూర్తినిస్తాయని వాటికి అనుగుణంగా విద్యార్థులు క్రీడలలో రాణించాలని సదుద్దేశంతో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశామని వారు తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు క్రీడా రంగంతో పాటు చదువుపై కూడా శ్రద్ధ వహించాలని వారు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫీస్ రా ఆధ్వర్యంలో ఎంత గొప్ప కార్యక్రమా న్ని వారిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి, ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, రీజియన్ చైర్ పర్సన్ ప్రదీప్ రెడ్డి పిచ్చయ్య చార్టెడ్ ప్రెసిడెంట్ ఉన్న శైలజ డీసీ రాధా రాణి డిసి జయలక్ష్మి వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వనజ మాజీ ప్రెసిడెంట్ ఉషారాణి నారని బాలామణి ఎంఈఓ మాతృ నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు

కొండ మల్లేపల్లి డిసెంబర్ 09 వార్త మిర్రర్ : కొండమల్లేపల్లి మండల కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తా వద్ద నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదిన పురస్కరించుకొని టిపిసిసి సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి నేతృత్వంలో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ దూదిపాల వేణుదర్ రెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మరణం తర్వాత సోనియా గాంధీ రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల 60 ఏళ్ల కల ఎంతోమంది తెలంగాణ అమరవీరుల బలిదానాలను చూసి చెల్లించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన మహిళా శ్రీమతి సోనియాగాంధీ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి గారు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కైసర్ ఖాన్, మాజీ జెడ్పిటిసి సలహాదారులు పసునూరు యుగేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ ఎంపిటిసి సైదులు, మాజీ సర్పంచులు రమావత్ రవి నాయక్, గడ్డం శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ లు గంధం సురేష్, యేకుల సురేష్,యువజన కాంగ్రెస్



నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యేకుల అంబేద్కర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్య నాయక్ బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు లాలునాయక్, బక్కులు,సురేష్,సుఖ్య, అజయ్,పాండు నాయక్,తదితర నాయకులు పాల్గొన్నారు.




## మోత్కూర్ మండల కేంద్రంలో సోనియా జన్మదిన వేడుకలు

వార్తా మిర్రర్ మోత్కూరు డిసెంబర్ 9 : మోత్కూరు మండలంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరపడం జరిగింది. మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి అనంతరం పలువురికి మిఠాయిలు పండ్లు పంపిణీ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో అక్రమంగా నమోదైన వారిని తొలగించాలి

## యుటిఎఫ్ సబ్ కలెక్టర్కు వినతి

మిర్యాలగూడ, డిసెంబర్ 9:-( వార్త మిర్రర్ ప్రతినిధి) : వరంగల్, నల్గొండ, ఖమ్మం శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో అక్రమంగా నమోదైన ప్రైవేట్ అధ్యాపకులను తొలగించాలని సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టీ.నాగమణి, జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జయరాజు, ప్రధాన కార్యదర్శి సాజిద్అలీ ఉపాధ్యక్షులు రజియాలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ నల్గొండ, ఖమ్మం శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ నమోదు కార్యక్రమం ప్రారంభమై మొదటి దశ పూర్తయిందని ముసాయిదా జాబితా విడుదల చేయబడిందన్నారు. ముసాయిదా జాబితాలో ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటర్లుగా నమోదు కోసం దరఖాస్తు చేసి ఉన్నారన్నారు. దరఖాస్తులను నిబంధనలకు విరుద్ధంగా అనుమతించి ఓటర్ నమోదు చేసినట్లు దృష్టికి వచ్చిందని యుటిఎఫ్ నాయకులు సబ్ కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం ఇచ్చిన సర్వీస్ సర్టిఫికెట్ ను జిల్లా విద్యాశాఖ అధికారి కౌంటర్ సంతకం



ద్వారా ధ్రువీకరించాలన్నారు. ప్రైవేట్ జూనియర్ కళాశాల అధ్యాపకుల సర్వీస్ సర్టిఫికెట్ను జిల్లా ఇంటర్ విద్యాధికారి కౌంటర్ సంతకం చేయాలని అదేవిధంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సర్వీస్ సర్టిఫికెట్ను రీజినల్ చైన్ డైరెక్టర్ కౌంటర్ సంతకం చేయాలన్నారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకుల సర్వీస్ సర్టిఫికెట్లపై యూనివర్సిటీ రిజిస్ట్రార్ కౌంటర్ సంతకం చేయాలని సూచనలోని ఉత్తరువు లోని రూల్ (4) (xvii)(xviii) చెబుతున్నాయన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల సర్టిఫికెట్లపై ఆయా అధికారుల కౌంటర్ సంతకాలు లేకుండానే అప్రూవ్ చేసినట్లుగా అనుబంధం-1ను పరిశీలించి, అర్హత లేని ఓటర్లను జాబితా నుంచి తొలగించవలసిందిగా కోరామని యుటిఎఫ్ నాయకులు తెలిపారు.



## వందే భారత్ బ్లడ్ సెంటర్ మద్దతుతో ఉరుకుటి చైతన్య ఆధ్వర్యంలో దివ్యాంగుల రాష్ట్ర క్రికెట్ పోటీలు

విశాఖపట్నం వార్త మిర్రర్ : గాజువాక జింక్ మైదానంలో వందే భారత్ బ్లడ్ సెంటర్ మద్దతుతో ఉరుకుటి చైతన్య ఆధ్వర్యంలో దివ్యాంగుల రాష్ట్ర క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుర్గా దేవాలయం చైర్మన్ ఆకుల అప్పలసూరి, ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొని ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవయవాలు అన్నీ ఉన్న నేటి యువత తప్పుడు త్రోవలో నడుస్తుంటే, దివ్యాంగులైన క్రీడాకారులు అద్భుతమైన ఆటను ప్రదర్శించి నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు . ప్రభుత్వాలు కూడా దివ్యాంగుల క్రీడాకారులకు మద్దతుగా ఉండి ప్రోత్సహించాలని వారు సూచించారు. ఈ పోటీలలో రాష్ట్రం నుంచి పది జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారుని అన్నారు.ఈ పోటీలు మూడు రోజుల పాటు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాటా శ్రీను, వందే భారత్ బ్లడ్ సెంటర్ నిర్వాహకుల వినోద్ బాలు, ప్రముఖ న్యాయవాది లీల ప్రసాద్, క్రీడాకారులు ప్రముఖులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవలందించే ఆశా తల్లులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.!

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజిక డా, ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా వర్కర్ల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తమని అభయహస్తం మేనిఫెస్టో పేజీ నెంబర్ 26లో హామి ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీ అమలు చేయాలంటూ అశా అక్కా చెల్లెళ్లు రోడ్డెక్కితే పోలీసులతో ఇష్టారీతిన కొట్టించడం దుర్మార్గం అన్నారు డా, ర్యాకల శ్రీనివాస్ ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు సేవలందించే ఆశా వర్కర్లకు నిరసించే హక్కు లేదా? సమస్యలు పరిష్కరించాలని అడిగే స్వేచ్ఛ లేదా? తెలంగాణ ఏర్పాటుకు మందు ఆశాల గౌరవ వేతనం రూ. 1500 మాత్రమే ఉంటే, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 10వేలకు పెంచి వారి సేవలను గుర్తించారు, వారిని గౌరవించారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీ నెరవేర్చలేదు. ప్రశ్నిస్తే పోలీసులతో పళ్లూడగొట్టించే దుర్మార్గ వైఖరిని అవలంబిస్తూ, ఆశాల ఆశలపై నీళ్లు చల్లుతుండటం సిగ్గుచేటు అన్నారు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షను నిర్వహించిన సోనియా గాంధీ జన్మదిన పురస్కరించుకొని మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి తాజా మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా మాజీ ఎంపీపీ తండ మంగమ్మ మరియు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.

## బీసీ విద్యార్థులకు విదేశీ విద్య నిధి పథకానికి నిధులు విడుదల చేయాలని సిఎం రేవంత్ రెడ్డికి బీసీ నేత లింగంగౌడ్ లేఖ



మిర్యాలగూడ, డిసెంబర్ 9:-( వార్త మిర్రర్) వెనుకబడిన కులాల విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఉద్దేశించి ప్రవేశపెట్టిన మహాత్మ జ్యోతిబాపూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకానికి నిధులు విడుదల చేయకపోవడంతో విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న బీసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నిధులు విడుదల చేసి ఆదుకోవాలని సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకం అమలవుతుందన్న ఆశతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ విదేశాల్లో తమ పిల్లలను వివిధ కోర్సుల్లో విదేశీ విద్యాలయాల్లో చేర్పించారని రెండు సంవత్సరాలుగా ఈ పథకాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఒక అనాధ శాఖగా మారిందని లింగంగౌడ్ ధ్వజమెత్తారు. బీసీ సంక్షేమ శాఖ నిర్లక్ష్య ధోరణితో విదేశాలకు వెళ్లిన విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని సిఎం వెంటనే జోక్యం చేసుకొని నిధులు విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.



## మానికేశ్వరి నగర్ బస్తీలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 9... తార్నాక డివిజన్ మాణికేశ్వరి నగర్ బస్తీ లో తెలంగాణ ఇచ్చినా తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపు కున్నారు. సికింద్రాబాద్ కంటెస్టెడ్.ఎంఎల్ఏ.ఇన్చార్జి ఆదం సంతోష్ కుమార్, సీనియర్స్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక వర్కింగ్ ప్రెసిడెంట్ అమల శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ లాజరస్, డిసిసి జనరల్ సెక్రెటరీ వరికుప్పల రవి, జి వెంకటేష్, ఈ.నరసింహ, కే నరసింహ, లింగయ్య,లక్ష్మణ్,తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ బ్రహ్మాజీ.కిషోర్ యాదవ్, కె నరేష్, ఎస్.అశోక్, షేక్ మహబూబ్ తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మా ఊరికి బస్సు వేయండి

## కిష్టంపేట గ్రామస్తుల మొర

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 9 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . మండలంలో అతిపెద్ద గ్రామమైన కిష్టంపేట గ్రామానికి బస్సు లేకపోవడంతో ఆ గ్రామ ప్రజలు మండల కేంద్ర%శీ% రాయికల్ వెళ్లాలన్న, జిల్లా కేంద్రం జగిత్యాల కు వెళ్లాలన్న రెండు కిలోమీటర్ల దూరం ఉన్న అల్లీపూర్ వరకు నడిచి వెళ్ళాల్చి వస్తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మా గ్రామానికి ఎప్పటి నుండో జగిత్యాల నుండి కండ్లపెల్లి మీదుగా మా గ్రామం నుండి రాయికల్, ద్యావన్ పెల్లి వరకు జగిత్యాల డిపో వారు బస్సు నడిపేవారు అని కరోనా సమయంలో బస్సును రద్దు చేశారంటే ఇప్పటివరకు మళ్లీ బస్సును పునరుద్ధరించలేదని కిష్టంపేట గ్రామస్తులు పేర్కొన్నారు. కిష్టంపేట గ్రామం నుండి కాలేజీ చదువుల కోసం అటు జగిత్యాల కు ఇటు మండల కేంద్రమైన రాయికల్ కు విద్యార్థులు వెళ్తూ ఉంటారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో




కాలేజీ విద్యార్థులు వ్యయ ప్రయాసలకు ఓర్చి అతి కష్టం మీద కళాశాలల కు చేరుకుంటారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిందని బస్సు సౌకర్యం లేకపోవడంతో మా గ్రామ మహిళలకు ఆ ఉచిత సౌకర్యం అందుబాటులోకి రావడం లేదని గ్రామస్తులు అంటున్నారు. గ్రామ పంచాయతీ అయిన కిష్టంపేట గ్రామానికి రద్దయిన బస్సును మళ్లీ పునరుద్ధరించాలని , గ్రామ ప్రజల ప్రయాణ ఇక్కట్లను రూపుమాపాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండల , గ్రామ ,నాయకులు కిష్టంపేట గ్రామానికి బస్సును పునరుద్ధరించేలా ఆర్టీసీ అధికారులను కోరాలని, అలాగే ఎమ్మెల్యే, సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎన్నికలప్పుడు ఇచ్చిన బస్సు వాగ్దానాన్ని నిలుపుకోవాలని, దీనికి గ్రామ నాయకులు వారిపై ఒత్తిడి తేవాలని గ్రామస్తులు, మహిళలు కోరుతున్నారు.** - తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి

# మృతుని కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ నగేష్ ఆర్థిక చేయూత

ఆత్మకూరు ఎం: మండల కేంద్రానికి చెందిన NSUI నాయకులు చేపూరి(తమ్మల్) సోమేశ్వర సాయి గారి తండ్రి వెంకటేశ్వర్లు గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది... వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి వారి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్,PACS డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గుండెగాని ఐలయ్య,280 వ బూత్ ఇంచార్జ్ మూరారిశెట్టి మల్లేశం, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్లు దిగోజు శ్రీనివాసచారి, యాస గోవర్ధన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోల లక్ష్మయ్య,నాయకులు జన్నాయికోడె రాములు,స్వామి,ఎద్దు వెంకన్న,జన్నాయికోడే యుగంధర్,దేవరకొండ రాము,రంగ శ్రీను, దంతురి శ్రీశైలం,ఎలగందుల శ్రీనివాస్, కోరే మల్లేష్,ఎలినినేటి మురళీ, ఎలగంధుల మహేష్,



తవిటీ రాజు,గుండెగానీ కిరణ్,తొండల అనిల్, రాచమల్ల ప్రసాద్, లోడీ మహేష్,కోరే హరీష్, పైల్ల మహేష్, పంజాల వివేక్, నంగునూరి శివ,సింగిరెడ్డి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షణ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన ట్రస్మా, యుటిఎఫ్, సంఘాలు

మిర్యాలగూడ డిసెంబర్ 9:- (వార్తమిర్రర్) : మిర్యాలగూడ మండలం నల్లగొండ జిల్లా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని ఈ నెల 6 నుండి సోమవారం వరకు మండల రిసోర్స్ కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. నాల్గవ రోజు రిలే నిరాహార దీక్షలలో ట్రస్మా ప్రైవేట్ యాజమాన్యం గాదె రవీందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి అమరేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు, కే.కే జయరాజ్ జిల్లా సహాయక కార్యదర్శి, శ్రీపతి శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు పి.రాజు పట్టణ కోశాధికారి, అనంతుల సోమయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సైదులు పాల్గొని సంఘీభావం తెలపడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘ అధ్యక్షులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, యుటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నుండి రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా కార్యదర్శి మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోడిరెక్క జయరాజు. ప్రధాన కార్యదర్శి సాజిద్ అలీ. ఉపాధ్యక్షురాలు ఎస్ కే రజియా బేగం. కార్యదర్శుడి మహిత, శ్రీదేవి. కూడా పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గాదె రవీందర్రెడ్డి, అమరేందర్రెడ్డి, యుటీఎఫ్ నాయకులు శ్రీనివాస్రెడ్డి, నాగమణి, కొర్ర కృష్ణ కాంత్ నాయక్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో పనిచేయుచున్న కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, సీఎం ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని, గత 20 సంవత్సరాలుగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చాలీచాలని జీతాలతో గడుపుతున్నారని, సుప్రీం కోర్టు కనీస వేతనం (మినిమం టైం స్కేలు) ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు 180 రోజులు ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన సమగ్ర శిక్ష ఉద్యోగికి మినిమం 20 లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, జీవిత బీమా 20 లక్షలు, ఆరోగ్య బీమా 20 లక్షలు, ఇవ్వాలని ట్రస్మా ప్రైవేట్ పాఠశాలల యూనియన్ తరపున అలాగే యుటిఎఫ్ సంఘం తరపున ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ దీక్ష జిల్లా అధ్యక్షులు మంగా నిరంజన్ ఆధ్వర్యంలో సోమవారం చేశారు. ఈరోజు వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సానుకూల స్పందన రాకుంటే ఈ నెల 10 నుండి నల్లగొండ కలెక్టర్ ఆఫీస్ ముందు నిరవధిక సమ్మె చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు మంగ నిరంజన్ సీసీఓ గుండా హారిక ఎంఐ కోఆర్డినేటర్, సిఆర్పిలు గోవర్ధనచారి, శ్రీనివాసచారి, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు - కిరణ్ కుమార్, సుధా, వంశీకృష్ణ, అంజయ్య, నాగమణి, పుష్పలత, రేణుక, మోహన్, రేణుక, శ్రీదేవి, జ్యోతి, ఐఈఆర్టీ-జ్యోతి. కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మెసెంజర్ లో పాల్గొన్నారు.





# మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదినోత్సవ వేడుకలు





మిర్యాలగూడ డిసెంబర్ 9:-( వార్త మిర్రర్ ప్రతినిధి) తెలంగాణ ప్రధాత ఎఐసీసీ మాజి అద్యక్షులు సోనియగాంధీ జన్మదినాన్ని సోమవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాధన విషయంలో ఆమె తన జన్మదినం రోజు ప్రకటించిన ప్రత్యేక తెలంగాణ హామీని నెరవేర్చి ఆమె మాట నిలబెట్టుకోవడం ఆమె గొప్పతనానికి నిదర్శనమని తల్లి సోనియా గాంధీకి ఆమె జన్మదినం రోజున తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి ఆమెకు ఒక గిఫ్ట్ ఇచ్చామని ఆనాడు 65 వేలకోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణను సోనియా గాంధీ ఇస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ వైన్స్ టెండర్ల డబ్బులను, ఔటర్ రింగ్ రోడ్, ఉద్యోగస్తుల జిపిఎఫ్ డబ్బులు లాంటివి ఎన్నో రకాలుగా 7.30 లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చి తెలంగాణను దివాలా తీయించిన సిఎంగా కెసిఆర్ దివాళ కోరుతనాన్ని చూయించారని అప్పుల తెలంగాణను చేతబట్టిన సిఎం రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు అసలు కట్టుకుంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ, గ్యాస్ సిలిండర్లకు 500 రూపాయలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగ, విద్య, ఉపాధి, వైద్య, రంగాలపై దృష్టి సారిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ బీసీ కులగణనను చేపట్టి తెలంగాణను ముందంజలో ఉంచారని అందుకు మేమంతా సంతోషిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, చిలుకూరి బాలకృష్ణ, గాయం ఉపేందర్ రెడ్డి ,పొదిల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పి.రాంలింగయ్య, మహబూబ్ అలీ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు బసవయ్య గౌడ్, పైడిమర్రి నరసింహారావు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సలీం, ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు ఆరిఫ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హజార్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ వార్డ్ ఇన్చార్జిలు, యువజన కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ వివిధ వార్డులు, గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఈనెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్

మిర్యాలగూడ డిసెంబర్ 9:- (వార్తమిర్రర్): డిసెంబర్ 14న జాతీయ మెగా లోక్ అదాలత్ స్థానిక కోర్టు సముదాయంలో నిర్వహించనున్నారని మిర్యాలగూడ పట్టణ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్ సోమవారం తెలిపారు. కక్షిదారులందరూ రాజీ పడదగిన కేసులలో రాజీ పడవలసిందిగా సుప్రీంకోర్టు చెబుతున్నది, రాజీమార్గమే రాజమార్గం ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లా అదనపు జిల్లా జడ్జి, సీనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అదనపు ఒకటో, రెండో జూనియర్ సివిల్ జడ్జిలు లోక్ అదాలత్ నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..



## కల్వకుర్తిలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కల్వకుర్తి డిసెంబర్ 9 వార్త మిర్రర్ ప్రతినిధి:- కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో కేక్ కట్టింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. పార్టీ కోసం పదవులను తృణ ప్రాయంగా త్యజించిన త్యాగమూర్తి సోనియా గాంధీ అని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రజల సెంటిమెంట్ గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కొనియాడాడు. పేద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులతో కలసి కేక్ కటింగ్ చేసి ఒక్కొక్కరు కేక్ తినిపించుకొని తమ అభిమాన నాయకురాలి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ లు, మార్కెట్ డైరెక్టర్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మ్యాన్ హోల్ కోసం గుంతల తవ్వి నిర్మాణం మరిచారు



మిర్యాలగూడ డిసెంబర్ 9:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ ఎస్పీ ఫంక్షన్ హాల్, మస్జిద్ సమీపంలో రోడ్డుపై మ్యాన్ హోల్ నిర్మించేందుకుగాను రెండు నెలల క్రితం పెద్ద గుంతను తవ్వారు.. పెద్ద పైపులను ఏర్పాటు చేశారు, మ్యాన్ హోల్ నిర్మించే విషయం మరిచారు. దీంతో ఆ రోడ్డుపై నుంచి వెళ్లే ద్విచక్ర వాహనదారులు పాదాచారులు ఇబ్బంది పడుతున్నారు. భారీ గుంత అతి సమీపంలోనే ఫంక్షన్ హాల్ ఉండడంతో శుభకార్యాలకు కారు, వాహనాలపై వచ్చే ప్రజలకు రోడ్డు గుంత వల్ల రాకపోకలు కొనసాగించలేక పలు అవస్థలు గురవుతున్నారు. నిత్యం ఈ రోడ్డు నుంచి నడిచే పాదచారులు, వాహనదారులు, కాలనీవాసులు పలుసార్లు మ్యాన్ హోల్ నిర్మించాలని మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్న నేటికీ సమస్య పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు సైతం ఆడుకుంటూ గుంతలో పడి ప్రమాదాలు జరగవచ్చని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు మ్యాన్ హోల్ కోసం భారీ గుంత తవ్వి నిర్మించే విషయం గుర్తుందా లేదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుందని కాలనీవాసులు పేర్కొంటూన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి త్వరితగతిన మ్యాన్ హోల్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని రోడ్డుపై రాకపోకలు, ప్రజలు నడిచి వెళ్లే విధంగా చూడాలని కోరుతున్నారు.



## అన్నదాన ప్రభుకు ఘనంగా అయ్యప్ప పడిపూజ: ఏపూరిమహేష్ గురుస్వామి

సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 9:(వార్తమిర్రర్) : నారాయణపురం మండల కేంద్రంలో ఆయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఏపూరి మహేష్ స్వామి -పూజ దంపతులు ఈరోజు శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ యొక్క పూజ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి విచ్చేసి ఆ యొక్క అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు ఈయొక్క కార్యక్రమంలో నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల యువజన కార్యదర్శి కొండా నవీన్ గౌడ్ అయ్యప్ప స్వామి గురు స్వాములు మరియు స్వాములు ఉప్పల రవి గ్రామస్తులు పాల్గొన్నారు

## దూసర్ల సత్యనారాయణ మృతి పట్ల సగర సంఘం నాయకుల తీవ్ర దిగ్భ్రాంతి

### కుటుంబ సభ్యులను పలువురు నాయకుల పరామర్శ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం గ్రామంలో సగర సంఘం నాయకుడు దూసర్ల సత్యనారాయణ అకాల మరణం పట్ల గ్రామ ప్రజలు, సగర సంఘం నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు, దూసర్ల సత్యనారాయణ మరణ వార్త తెలియగానే పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ కుల సంఘాల అధ్యక్షులు, సంఘం నాయకులు తన నివాసానికి చేరుకొని ఘనంగా నివాళులర్పించారు, దూసర్ల సత్యనారాయణ గురించి పలువురు మాట్లాడుతూ నిత్యం కనపడ్డ ప్రతి వారిని వరుసలతో ప్రేమగా పిలుస్తూ పలకరించే మంచి వ్యక్తిని ఈరోజు కోల్పోయామని అన్నారు, శ్రీరామ లేబర్ సొసైటీ అధ్యక్షుడిగా సేవలందించారని పలువురు తెలిపారు, రాజకీయాల్లో తను నమ్ముకున్న నాయకుల కోసం ఎంతో పని చేశారని బద్ధుల కృష్ణయ్య యాదవ్ కు అనుచరుడిగా తిరుగుతూ కృష్ణయ్య సర్పంచిగా ఎన్నికకు తన కృషి ఉందని తెలిపారు, స్వరాష్ట్ర సాధన కోసం కర్నే ప్రభాకర్ నాయకత్వంలో టిఆర్ఎస్ లో చేరి రాష్ట్రం సాధించేవరకు టిఆర్ఎస్ లో అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు, కాంగ్రెస్ వీరాభిమానిగా మునుగోడు నియోజకవర్గం లో కాంగ్రెస్ గెలవాలని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రావాలనే దూసర్ల సత్యనారాయణ కోరిక నెరవేరిందని పలువురు నేతలు తెలిపారు,

# ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు

## హాజరైన జువ్వాడి నర్సింగరావు

వార్త మిర్రర్ మల్లాపూర్ డిసెంబర్ 9 : మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా మహిళలు కార్యకర్తలు నాయకులు ర్యాలీగా వెళ్లి భారతమాత కూడలి వద్ద నర్సింగరావు మహిళలు కార్యకర్తలతో కలిసి సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ మల్లాపూర్ మండలం కి ఈ 12 నెలలకు 12కోట్లు 50 లక్షలు పనులు పూర్తి చేశాము.అలాగే ఈరోజు కనుక సోమేశ్వర గుట్ట కింద ఐమాస్ లైట్ కుమ్మరి సంఘానికి రెండు లక్షలు, ఎస్సీ కాలనీలో నాలుగులక్షల రూపాయల పనులకు గాను ప్రొసీడింగ్ కాఫీలు అందజేశారు . అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి మార్కెట్ చైర్మన్ పుష్పలత మండలమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోటగిరి ప్రమోదిని గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ఎలాల కవిత రెడ్డి, మాజీ మండలపరిషత్ అధ్యక్షులు నల్ల రాజన్న, మండలఅధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఎర్ర భూమయ్య, బండారి రమేష్, రామ లక్ష్మణ్ నారాయణరెడ్డి, నల్ల రాజారెడ్డి, ఓ బి సి అధ్యక్షులు సురేష్ మైనార్టీ సెల్ అధ్యక్షులు జమాల్ మల్లాపూర్ టౌన్ అధ్యక్షులు జీవన్ రెడ్డి పి, బోదాస్



నరసారెడ్డి, సూర దివాకర్, బాపురెడ్డి ,పోరెడ్డి రవి,వినోద్, ఏఎంసి డైరెక్టర్లు, మహిళాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇన్స్పైర్ అవార్డులలో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఇటిక్యాల విద్యార్థిని

## అభినందించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 9 : ఇన్స్పైర్ మానక్ 2023-24 అవార్డుల జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం ఆరు, ఏడవ తేదీలలో జగిత్యాల లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇటిక్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన భేతి రశ్మిత ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమల దారి సదాశివ్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం బేటి రశ్మితను, గైడ్ టీచర్ ముక్కెర శేఖర్, గాజెంగి రాజేశం లను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఇటిక్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ సామల వేణు, మాజీ ఎంపీటీసీ కొమ్ముల ఆది రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తాలుక లావణ్య, ప్రముఖ సామాజిక వేత్త మాజి ఎంపిపి కాటి పెల్లి గంగారెడ్డి, విడిసి చైర్మన్ గంగాయాదవ్, మాజీ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, కంటె విష్ణు లు కూడా విద్యార్థిని ని, గైడ్ టీచర్ ను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ విషయాన్ని ఇన్స్పిరేషన్ గా తీసుకొని ముందు ముందు మరిన్ని విజయాలను సాధించాలని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాజంగి రాజేశం, టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, హనుమంతరావు, జియావుద్దీన్, ఎద్దండి రమేష్ రెడ్డి, స్వర్ణలత, శ్రీలత, నీరజ, ముజాహిద్, నాగలక్ష్మి , లింగయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్లో క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రాధాన్యత

**షాపుల వద్ద డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాల్సిందే**

**లేని పక్షంలో ఐదువేల రూపాయల వరకు జరిమానా**

**వినియోగదారులు డస్ట్ బిన్స్ ఉపయోగించాల్సిందే**

**వినియోగదారులకు 5 వందల రూపాయల వరకు జరిమానా**



కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్09:జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పట్టణ పారిశుద్ధ్యం మెరుగుపరచడంలో భాగంగా జి.హెచ్.ఎం.సి అధికారులు వినూత్నమైన విధానంతో ముందుకు వెళ్తున్నారు.ఇందులో భాగంగా రోడ్ల పక్కన వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారస్తుల నుండి చెత్త రోడ్లపై చేయడానికి అవకాశం ఉన్న ప్రతి పాన్ షాప్,టీ స్టాల్,టిఫిన్ సెంటర్లు,జ్యూస్ బండ్లు షాపులు,గప్ చుప్ అమ్మే వ్యాపారస్తులు,వైన్ షాపుల వద్ద వాటర్ బాటిల్స్,వాటర్ ప్యాకెట్స్,మిర్చి బజ్జీలు అమ్ముకునే స్థలాల వద్ద మైక్ ద్వారా కస్టమర్లకు అవగాహన కల్పిస్తూ హెచ్చరికలు జారీ చేశారు.ఇందులో భాగంగా షాపు యజమాని సరిపడా డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకోవాలని లేని పక్షంలో వెయ్యి రూపాయల నుంచి 5 వేల రూపాయల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.కస్టమర్లు ఎలాంటి వ్యర్థాలను టీ కప్పులు,పాన్ పరాగ్,గుట్కా,ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్,వాడిన వాడి పడేసే సిగరెట్ డబ్బాలు, అగ్గిపెట్టెలు,ప్లాస్టిక్ గ్లాసులు,థర్మకోల్ ప్లేట్లు, కప్పులు,సంబంధిత వ్యాపార స్థలాలలో ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ లో మాత్రమే వేయాలని,ఇలాంటి వ్యర్థాలను రోడ్లపై వేసినచో కస్టమర్కు వంద రూపాయల నుండి 5 వందల రూపాయలు పెనాల్టీ విధించబడునని కాప్రా జిహెచ్ఎంసి అధికారులు తెలియ చేశారు.షాపు యజమాని అందుకు తగిన డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకొనిచో 1000 రూపాయల నుండి 5 వేల రూపాయలు జరిమానా విధించబడునని డిప్యూటీ కమిషనర్ కాప్రా ప్రకటించారు.సోమవారం ప్రారంభించిన ఈ వినూత్న కార్యక్రమంలో కాప్రా సర్కిల్ హెల్త్ అండ్ శానిటేషన్ విభాగము సెక్షన్ హెడ్ ప్రశాంత్,శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్,జవాన్ అశోక్,కృష్ణ,ఎస్ఎఫ్ఏలు మంజుల,శిరీష,అశ్విని ప్రసాద్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ముందుకొచ్చి మైకులను ఏర్పాటు చేసుకున్న షాపు యజమానులను అభినందిస్తూ శాలువా కప్పి బొకేతో సత్కరించారు.ఈ కార్యక్రమాన్ని సర్కిల్లో అన్ని ప్రాంతాలకు విస్తరింప చేస్తూ అందరూ షాపు యజమానులను,ప్రజలను చైతన్యవంతులను చేయాలని పట్టణ పారిశుద్ధ్యం మెరుగుపడడానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని,ఇలా చేయడం వలన కాప్రా సర్కిల్ పట్టణ పారిశుద్ధ్యం మెరుగుపడడంలో ఒక అడుగు ముందుకు వేయవచ్చని కాప్రా సర్కిల్ డి.ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రశాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సాకేత్ రోడ్ లో గల మైసమ్మ టీ స్టాల్,దీపక్ పాన్ షాప్,కంచమ్మ టీ పాయింట్,శ్రీ టీ పాయింట్.హై టెన్షన్ రోడ్ లో బాలాజీ టీ స్టాల్,రాధిక రోడ్లో గోల్డెన్ టీ పాయింట్,రాథోడ్ టీ పాయింట్ వద్ద 8 షాపు యజమానులు మైకులను అమర్చుకున్నారు.

# గోవుకి ప్రదక్షిణం చేస్తే సాక్షాత్తు 33 కోట్ల దేవతలకు ప్రదక్షిణం చేసినట్లేనని పురాణాలు చెబుతున్నాయి

## గోవులు ఎక్కడ సంతోషంగా ఉంటాయో అక్కడ శ్రేయస్సు ఉంటుందని బలమైన నమ్మకం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : ఆవులకు మన హృదయాలలో ప్రత్యేక స్థానం ఉంది మరియు వాటిని సంరక్షించడం గౌరవప్రదమైన కర్తవ్యం అని మనమంతా నమ్ముతాము,గోవులకు సేవ చేయడం వల్ల ఎన్నో జన్మల పాపాలు నశిస్తాయి. మంచి సంతానం కలుగుతుంది. సులభంగా దైవానుగ్రహం లభిస్తుంది. అష్టైశ్వర్యాలు కలుగుతాయని హిందువుల బలమైన నమ్మకం.!ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, ఆవు మూత్రం, ఆవు పేడ.. ఈ ఐదింటిని కలిపి పంచగవ్యాలు అంటారు. ఆవుపాలు తల్లిపాలతో సమానం. ఆవు పాలతో స్వామికి చేయించే అభిషేకం అష్టైశ్వరఫలం. ఆవు నెయ్యి బుద్ధి బలాన్ని పెంచుతుంది. ఆవు పాలలో విషాన్ని హరించే శక్తి వుంది. అపవిత్రమైన స్థలంలో గోమూత్రంతో శుద్ధి అవుతుంది. గోమయంతో అలికిన ఇంట్లో లక్ష్మీదేవి నివశిస్తుంది. బలమైన నమ్మకం అందుకే గోవుకి ప్రదక్షిణం చేస్తే సాక్షాత్తు 33 కోట్ల దేవతలకు ప్రదక్షిణం చేసినట్లేనని పురాణాలు చెబుతున్నాయి





# మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరం వారి కుటుంబానికి స్ఫూర్తి ఫౌండేషన్ అండగా ఉంటుంది- రాపర్తి సురేష్ గౌడ్

## దూసర్ల సత్యనారాయణ మృతి చెందడం సగర సంఘానికి తీరని లోటు- రాసాల వెంకటేష్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన దూసర్ల సత్యనారాయణ సాగర్ ఈరోజు తెల్లవారుజామున మరణించిన విషయాన్ని సగర సంఘం నాయకులు రాసాల వెంకటేష్ సాగర్ స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ కు తెలుపగా దూసర్ల సత్యనారాయణ మరణించడం బాధాకరమని అన్నారు, తక్షణ సహాయం కింద 5000 /రూపాయలు ఆ కుటుంబానికి అందించాలని తెలిపారు మృతుని కుటుంబానికి స్ఫూర్తి ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా ఇవ్వమని తెలిపారు రాపర్తి సురేష్ గౌడ్, కీ,శేదూసర్ల సత్యనారాయణ మృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు 5000/ వేల రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆత్మగౌరవ భగీరథ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్, తెలంగాణ బిక్షం, బొడ్డుపల్లి గాలయ్య, చింతల కృష్ణయ్య బాకారం వెంకటేష్, బాకారాం కృష్ణయ్య, రాసాల విజయ్, బల్లూరి నరేందర్,డి.రాజశేఖర్,సిఎచ్ లక్షమ్మయ్య తదితరులు పాల్గొన్నారు .

## సంస్థాన్ నారాయణపురం మండలానికి

# 108 అంబులెన్స్ కేటాయించండి

**బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళకార్తీక్ గౌడ్**



సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 9:( వార్త మిర్రర్) నారాయణపూర్ : మండల కేంద్రంలో సోమవారం రోజున బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపూర్ మండలానికి 108 అంబులెన్స్ ను కేటాయించాలని కోరారు. నిత్యం ప్రమాదం జరుగుతూ సరైన సమయంలో వైద్యం దొరకక మృతి చెందడం జరుగుతుంది. అలాగే సంస్థాన్ నారాయణపూర్ తండాలలో కనీస బస్సు సౌకర్యాలు లేవు అక్కడున్న గర్భిణీ స్త్రీలకు గాని లేక ఏదైనా ప్రమాదం సరైన రవాణా సౌకర్యం కూడా ఉండదు. చౌటుప్పల్ మండలం మరియు నారాయణపూర్ మం దలం ప్రమాదం ఒకేసారి జరిగితే అంబులెన్స్ నారాయణపురం మండలం రావడానికి మూడు గంటల పైగా పడుతుంది. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 213 నూతన 108 అంబులెన్సును ప్రారంభించడం జరిగింది. అందులో నుండి నారాయణపూర్ మండలానికి ఒక 108 అంబులెన్స్ ని కేటాయించే విధంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ తీసుకోవాలని బీసీ యువజన సంఘం నుండి డిమాండ్ చేస్తున్నాం.



## రాయికల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 9 : జగిత్యాల డి.ఎస్.పి. రఘు చందర్ తేదీ 09-12-2024 సోమవారం రాయికల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణ, నేరాల నమోదు మరియు సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, రాయికల్ ఎస్సై సుదీర్ రావు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## జీవశాస్త్రంలో విద్యార్థుల ప్రతిభ

రాయికల్ లో సోమవారం మండల స్థాయి జీవశాస్త్రం ప్రతిభ పరీక్షలు నిర్వహించారు.రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి పారిపెల్లి సుప్రజ ఇంగ్లీష్ మీడియం విభాగం ప్రథమ బహుమతి సాధించింది. ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థిని సుగంధిక ద్వితీయ బహుమతి సాధించింది. తెలుగు విభాగం లో తాట్లావాయి ఉన్నత పాఠశాల విద్యార్థి లక్ష్మి, అల్లీపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వర్ష వర్ధిని ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి రాఘవులు, కలవకోట కార్తిక్, నరేష్, లక్ష్మికాంతం, రాజేష్,మండలం లోని సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## బకెట్ దండ నిర్వహిస్తున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**ఇసక లారీ యజమానులపై వేధింపులు ఆపాలి-పందుల యాదగిరి గౌడ్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : రాష్ట్రంలో ఇసుక లారీ యజమానులపై పోలీసులు, ఆర్టిఏ అధికారులు దాడులు చేస్తూ తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, బకెట్ దందా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, పర్యవసానంగా తమపై ఆర్టిఏ, పోలీసులు అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు, టి జి ఎం డి సి అనుమతితోనే ఇసుక తీసుకొస్తున్నామని పోలీసులు మాత్రం 70000 నుంచి 80,000 వరకు చాలానా వేస్తున్నారని ఆరోపించారు, తెలంగాణ మైన్స్ అండ్ సాండ్ లారీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్ డిమాండ్ చేశారు.

# ఆర్బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా



న్యూఢిల్లీ, డిసెంబర్ 9: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి, రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రాను సోమవారం కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆర్బీఐకి ఈయన 26వ గవర్నర్ కానున్నారు. ప్రస్తుత గవర్నర్ శక్తికాంత దాస్ పదవీకాలం మంగళవారం (డిసెంబర్ 10)తో ముగుస్తున్నది. ఈ క్రమంలోనే ఆయన స్థానంలోకి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తున్న సంజయ్ మల్హోత్రాను మోదీ సర్కారు తీసుకొచ్చింది. ఈ మేరకు కేబినెట్ నియామకాల కమిటీ లైన్‌క్లియర్ చేసింది. బుధవారం (డిసెంబర్ 11) నుంచి మూడేండ్లపాటు ఆర్బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతల్ని నిర్వర్తించనున్నారు. ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్‌ను పూర్తిచేసిన సంజయ్ మల్హోత్రా.. అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీని సైతం పొందారు.

## లక్ష డాలర్లకు బిట్‌కాయిన్



న్యూయార్క్, డిసెంబర్ 5: అదృశ్య కరెన్సీ బిట్‌కాయిన్ జెట్‌స్పీడ్ వేగంతో దూసుకుపోతున్నది. రోజుకొక రికార్డు స్థా యికి చేరుకుంటున్న ఈ బిట్‌కాయిన్ తాజాగా లక్ష డాలర్లకు చేరుకున్నది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంఫ్ గెలిచినప్పటీ నుంచి ఈ కరెన్సీ భారీగా పెరుగుతున్నది. ఈ నేపథ్యంలో గురువారం బిట్‌కాయిన్ విలువ 103,400 డాలర్లకు ఎగబాకింది. ఈ ఏడాది ఈ అదృశ్య కరెన్సీని కొనుగోలు చేసిన వారు కోటీశ్వరులైనారని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో గురువారం బిట్‌కాయిన్ విలువ 103,400 డాలర్లకు ఎగబాకింది. ఈ ఏడాది ఈ అదృశ్య కరెన్సీని కొనుగోలు చేసిన వారు కోటీశ్వరులైనారని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.




## హ్యుందాయ్ కార్లు ప్రియం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన హ్యుందాయ్ మోటర్ ఇండియా కూడా తన వాహన ధరలు పెంచబోతున్నట్లు ప్రకటించింది. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల వాహన ధరలను రూ.25 వేల వరకు పెంచుతున్నట్లు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకు లోనుకావడం, లాజిస్టిక్స్ ఖర్చులు అధికం కావడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని కంపెనీ డైరెక్టర్, సీవోవో తరుణ్ గార్గ్ వెల్లడించారు. కొత్త మాడల్‌తోపాటు పాత మాడళ్లకు కూడా ఈ ధరల పెంపు వర్తించనున్నదన్నారు. ప్రస్తుతం సంస్థ రూ.5.92 లక్షల విలువైన గ్రాండ్‌ఐ10 నియోస్ నుంచి రూ.46.05 లక్షల విలువైన ఎలక్ట్రిక్ వాహనం అయోనిక్ 5 మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.

## వన్‌ప్లస్ 6 వేల కోట్ల పెట్టుబడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: చైనాకు చెందిన స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ వన్‌ప్లస్..భారత్‌లో వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి వచ్చే మూడేండ్లలో రూ.6 వేల కోట్ల పెట్టుబడి పెట్టబోతున్నట్లు ప్రకటించింది. ఇక నుంచి ప్రతియేటా రూ.2 వేల కోట్ల చొప్పున మూడేండ్లపాటు రూ.6 వేల కోట్లను ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి, సర్వీసింగ్‌ను మరింత బలోపేతం చేయడానికి ఖర్చు చేయనున్నట్లు కంపెనీ సీఈవో రోబిన్ లియూ తెలిపారు. దేశీయ మార్కెట్లోకి మరిన్ని మాడళ్లను విడుదల చేయడానికి, కస్టమర్ సర్వీస్ సెంటర్లను, దేశీయ కస్టమర్ల అవసరాలకు తగ్గట్టుగా మాడళ్లను తీర్చిదిద్దడానికి ఈ నిధులు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. వచ్చే రెండేండ్లలో సర్వీస్ సెంటర్లను 50 శాతం మేర పెంచబోతున్నట్లు ఆయన ప్రకటించారు.



## టీజీఐపాస్‌తో 12 వేల కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్, డిసెంబర్ 5 : రాష్ట్రంలోకి గడిచిన ఏడాదికాలంలో టీజీఐపాస్ ద్వారా 1,901 యూనిట్లకు అనుమతులు మంజూరుకాగా, వీటిద్వారా రూ.12 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ పెట్టుబడులతో సుమారుగా 50 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ఈ అనుమతులు మంజూరైన వాటిలో 409 యూనిట్లు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయి. ఏడాది పాలన సందర్భంగా గురువారం మంత్రి పరిశ్రమల శాఖ సాధించిన ప్రగతి నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..వీటితోపాటు మరో రూ.9,646 కోట్ల పెట్టుబడులకు సంబంధించి 882 యూనిట్ల ఏర్పాటుకోసం దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇవికాకుండా రూ.200 కోట్ల కన్నా అధిక పెట్టుబడి, వెయ్యి మందికి మించి ఉద్యోగావకాశాలు కల్పించే మెగా ప్రాజెక్టులకు సంబంధించి 16 ప్రతిపాదనలు వచ్చినట్లు, వీటి ద్వారా రూ.14,433 కోట్ల పెట్టుబడులు, 9 వేల ఉద్యోగాలు లభించనున్నాయన్నారు. ములుగు జిల్లాలో మూతపడిన బిల్ట్ పరిశ్రమను తిరిగి తెరిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

AUROBINDO
Committed to healthier life!

## అరబిందో క్యాన్సర్ ఔషధానికి అమెరికా ఓకే

హైదరాబాద్, డిసెంబర్ 5: అరబిందో ఫార్మాకు చెందిన క్యాన్సర్ వ్యాధిని నియంత్రించే జనరిక్ ఔషధానికి అమెరికా నియంత్రణ మండలి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కంపెనీకి చెందిన అనుబంధ సంస్థయైన యుగియా ఫార్మా తయారు చేఇంది పాజోపానిబ్ ట్యాబ్లెట్ అమెరికా మార్కెట్లో విడుదల చేయడానికి లైన్‌క్లియర్ అయింది. దీంతో ఈ ఔషధం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం నాటికి అక్కడి మార్కెట్లోకి విడుదల చేయబోతున్నది.

# ఘనంగా కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్, పండ్ల పంపిణీ

ఎల్బీనగర్, 9 డిసెంబర్ : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఎల్బీనగర్ నియోజకవర్గం లో ఘనంగా జరిపారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాక్ లను 200 మంది రోగులకు అందజేశారు. ఈ సందర్భంగా జాల వెంకటరెడ్డి తో పాటు హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నేల పాటి రామా రావు, బుద్ద సత్యనారాయణ, పాశం అశోక్ గౌడ్ ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియా గాంధీ దేశ ప్రజలకు ఎంతో సేవ చేశారని తెలిపారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం విడతల వారీగా అమలు చేస్తుందని గుర్తు చేశారు. 200.యూనిట్ కరెంట్ బిల్లు పూర్తిగా మాఫీ చేయడంతో పాటు 500 రూపాయలు కు గ్యాస్ సరఫరా, రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల రూపాయలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు కావలసిన సమస్యల



పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంట్ల నర్సింహా యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలన్ సుధాకర్ గౌడ్, చర్ల రమేష్, ఎర్రబెల్లి ప్రగతి, భుజంగారెడ్డి , పద్మ రెడ్డి, మధు, వెంకటేష్ గౌడ్, సురేంద్ర, వినిష్ రెడ్డి, ప్రశాంత్, సుధీర్, రత్న, లావణ్య, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే పోటీలలో నాగార్జున స్కూల్ విద్యార్థులకు స్వర్ణ పథకాలు

ఎల్బీనగర్, 9 డిసెంబర్ : ఎల్బీనగర్ జోన్ పరిధిలోని నాగర్జున విద్యా సంస్థలకు చెందిన ఆర్. శాన్వి, ఎల్. ప్రణవ్ మలేషియా లోని కౌలాలంపూర్ లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి ఒక కాంక్ష పథకం సాధించి సత్తాను చాటారు. అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్" కే. ఎల్ మేయర్స్ కప్ -2024 " పోటీలలో రమావత్ షాన్వి నాయక్ 8-9 ఇయర్స్ కు చెందిన %జప్తతీఱం% విభాగాలలో ఒక స్వర్ణ పథకం ఒక కాంశ్య పథకం సాధించింది. 12-13 ఇయర్స్ విభాగంలో ప్రణవ్ స్వర్ణ పథకం సాధించింది. హస్తినాపురం డివిజన్ పరిధి సెంట్రల్ బ్యాంక్ కాలనీలోని నాగార్జున మోడల్ స్కూల్ లో సోమవారం జరిగిన కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మికొండ విఠల్ రెడ్డి పథకాలు సాధించిన శాన్వి నాయక్,ప్రణవ్ లను శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం తో అభినందించారు. ఈ సందర్భంగా విఠల్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో చదువుతో పాటు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. విశాలమైన ఆట స్థలాలతో పాటు అన్ని క్రీడలకు ప్రత్యేక కోచులను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ఆసక్తి నైపుణ్యతను గుర్తించి వారిని క్రీడలలో ప్రోత్సహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల వైస్ చైర్మన్ రజిని విఠల్




రెడ్డి, అకాడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ రావ్, కరాటే అకాడమిక్ కోచ్ లు రాజు నాయక్, ఈశ్వర్ నాయక్, కిషోర్ తదితరులుపాల్గొన్నారు.

# 15 లక్షల కోట్లు పెరిగిన సంపద

### గత ఐదు రోజుల్లో పరుగులు పెట్టిన మార్కెట్ క్యాప్
### వరుస లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు
### ఒక్కరోజే సెన్సెక్స్ 810, నిఫ్టీ 241 పాయింట్లు వృద్ధి
### ఐటీ, టెక్ కంపెనీల షేర్లు ఆకర్షణీయం



ముంబై, డిసెంబర్ 5: దేశీయ స్టాక్ మార్కెట్లు పడుతూ.. లేస్తూ.. పయనించినా, ఆఖర్లో మాత్రం లాభాల్లోనే ముగుస్తున్నాయి. ఇలా వరుసగా 5 రోజుల్లో మదుపరుల సంపద సైతం లక్షల కోట్ల రూపాయల్లో పెరగడం విశేషం. గురువారం ఒక్కరోజే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 809.53 పాయింట్లు లేదా 1 శాతం పుంజుకొని 81,765.86 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 1,361.41 పాయింట్లు ఎగబాకడం గమనార్హం. అయితే ఈ దశలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీ దిగిరాక తప్పలేదు. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 240.95 పాయింట్లు లేదా 0.98 శాతం ఎగిసి 24,708.40 దగ్గర నిలిచింది.

**అమెరికా జోష్**

భారతీయ ఈక్విటీలు ఇంతలా బలపడటానికి అమెరికా మార్కెట్ల ర్యాలీ బాగా కలిసొచ్చింది. అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ ఆకర్షణీయ వృద్ధిని కనబరుస్తుండటం, ద్రవ్యోల్బణం దిగొస్తుండటంతో తొలిసారి డోజోన్స్ 45వేల మార్కును దాటింది. అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచీ అమెరికా వృద్ధి సూచీలు పరుగులు పెడుతున్నాయి మరి. అక్కడి ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ చీఫ్ పావెల్ కూడా దేశ ఆర్థిక ముఖచిత్రం బాగుపడిందని కొనియాడటం.. మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత బలపర్చింది. ఇక దేశీయంగా చూస్తే.. ఐటీ కంపెనీల షేర్లు ఇన్వెస్టర్లను అమితంగా ఆకట్టుకున్నాయి. టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు భారీ లాభాలను అందుకున్నాయి. ఐటీ రంగ సూచీ గరిష్ఠంగా 1.96 శాతం పెరిగింది.

**ఎఫ్ఐఐ కొనుగోళ్లు**

గతకొంత కాలంగా దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ దిశగా అడుగులు వేస్తున్న విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ).. మళ్లీ కొనుగోళ్ల వైపు వచ్చారు. బుధవారం రూ. 1,797.60 కోట్ల విలువైన షేర్లను కొన్నట్టు స్టాక్ ఎక్స్ఛేంజీ వర్గాలు తెలిపాయి. దీంతో గురువారం సైతం ఇదే జోష్ ఉందన్న అంచనాలు వస్తున్నాయి. ఇక సెన్సెక్స్‌లో టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లూ పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 0.27 శాతం, స్మాల్‌క్యాప్ 0.16 శాతం అందిపుచ్చుకున్నాయి. ఇక శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలు ఉండనున్నాయి. దీంతో మార్కెట్ ట్రేడింగ్‌పై ఈ ప్రభావం ఎక్కువేనని చెప్పవచ్చు. గత ఏడాది ఏప్రిల్ నుంచి కీలక వడ్డీరేట్లను ఆర్బీఐ యథాతథంగానే ఉంచుతున్న విషయం తెలిసిందే.

**రూ.458 లక్షల కోట్లకు..**

వరుసగా ఐదోరోజూ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగియడంతో ఆయా సంస్థల మార్కెట్ విలువ కూడా అదే స్థాయిలో పెరుగుతూపోతున్నది. గడిచిన 5 రోజుల్లో బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.15,18,926.69 కోట్లు ఎగిసి రూ.4,58,17,010.11 కోట్లకు (5.41 ట్రిలియన్ డాలర్లు) చేరింది. ఈ ఐదు రోజుల్లో సెన్సెక్స్ 2,722.12 పాయింట్లు లేదా 3.44 శాతం పుంజుకున్నది. 'అంతర్జాతీయ మార్కెట్లలో డోజోన్స్, ఎస్అండ్‌పీ 500, నాస్‌డాక్ లాభాల్లో కదలాడుతుండటం.. భారతీయ మార్కెట్లకు లాభిస్తున్నది' అని మెహెతా ఈక్విటీస్ లిమిటెడ్ రిసెర్చ్ విభాగం సీనియర్ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ తాప్సీ అన్నారు. ఇక గురువారం జపాన్, చైనా సూచీలు లాభాల్లో, దక్షిణ కొరియా, హాంకాంగ్ సూచీలు నష్టాల్లో ముగిశాయి.

## 11 నుంచి విశాల్ మెగా మార్ట్ ఐపీఓ.. ఇవీ డిటెయిల్స్!

దేశవ్యాప్తంగా సూపర్‌మార్ట్‌లను నిర్వహిస్తున్న విశాల్ మెగా మార్ట్ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) తేదీలు వచ్చేశాయి. దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.8,000 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న విశాల్ మెగా మార్ట్ ఐపీఓ ఈ నెల 11న ప్రారంభం అవుతుంది. 13న ముగుస్తుంది. ఈ నెల 10న యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ కు అనుమతిస్తారని సమాచారం. ఇక ఐపీఓ ధరల శ్రేణిని విశాల్ మెగా మార్ట్ వెల్లడించాల్సి ఉంది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో విశాల్ మెగా మార్ట్ ఐపీఓ జరుగుతుంది. ఈ ఐపీఓ ద్వారా విశాల్ మెగా మార్ట్ ప్రమోటర్ సంస్థ సమయత్ సర్వీసెస్ ఎల్ఎల్పీ తన వాటాలు విక్రయించనున్నది. విశాల్ మెగా మార్ట్ సంస్థలో సమయత్ సర్వీసెస్ ఎల్ఎల్పీకి 96.55 శాతం వాటా ఉంది. తాజాగా విశాల్ మెగా మార్ట్ కొత్త వాటాలు జారీ చేయడం లేదు. కనుక మార్కెట్ల నుంచి సేకరించిన నిధులు పూర్తిగా వాటాదారులకే చేరుతాయి. విశాల్ మెగా మార్ట్ ఐపీఓకు గత సెప్టెంబర్ 25న సెబీ అనుమతి ఇచ్చింది. మధ్య, దిగువ మధ్య తరగతి వినియోగదారులే లక్ష్యంగా దేశంలోని వివిధ నగరాల్లో సూపర్ మార్ట్‌లు ఏర్పాటు చేసింది. ఈ ఏడాది జూన్ 30 నాటికి దేశవ్యాప్తంగా 626 స్టోర్లు నిర్వహిస్తున్నదీ సంస్థ. మొబైల్ యాప్, వెబ్ సైట్ ద్వారా విక్రయిస్తున్నది. తమ రిటైల్ స్టోర్లలో ఇన్ హౌస్ తోపాటు థర్డ్ పార్టీ బ్రాండ్ల వస్తువులు కూడా అమ్ముతున్నది. ఈ ఐపీఓకు కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, జెఫ్రీస్ ఇండియా, మోర్గాన్ స్టాన్లీ ఇండియా, ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్, జేపీ మోర్గాన్ ఇండియా లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## నైకా ఫ్యాషన్ సీఈవో రాజీనామా

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: నైకా ఫ్యాషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి నిహిర్ పరిఖ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామా వెంటనే అమలులోకి రానున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. వ్యక్తిగత అవసరాల నిమిత్తం రాజీనామా చేసిన ఆయనను వెంటనే రిలివరీ చేసినట్లు కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. కంపెనీ ఆదాయంలో ఈ ఫ్యాషన్ వర్టికల్ 10 శాతం ఆదాయాన్ని ఆర్జిస్తున్నది.

